# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- మాయగాళ్ల మాటలు విని మోసపోవద్దు
- బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందింది
- కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలి
- బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియా నాయక్

కారేపల్లి, నవంబర్ 24: 'బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాలుగున్నరేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఈనెల 30న జరుగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలి' అని పార్టీ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కెప్టెన్‌బంజర, ముచ్చర్ల, రాయిగూడెం, రుక్కి తండా, బండిపాడు, కొమినేపల్లి గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేవలం ఎన్నికలప్పుడే గ్రామాల్లోకి వచ్చి మాయమాటలు చెప్పే వాళ్లను నమ్మి మోసపోవద్దని సూచించారు. గ్యారెంటీ, వారెంటీ లేని హామీలు ఇస్తూ మభ్యపెట్టే వారిని నమ్మొద్దన్నారు. అభివృద్ధి చేసి చూపించిన బీఆర్ఎస్‌కు అధికారం కట్టబెట్టాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇల్లెందు నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశానని గుర్తుచేశారు. ఒకప్పుడు వీధి రోడ్లు బురదమడుగుతో నిండిపోయేవని, ఇప్పుడు సీసీ రోడ్లతో అద్దంలా మెరుస్తున్నాయన్నది మరిచిపోవద్దన్నారు. ఇప్పుడిప్పుడే నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్నదని, వేరే వారికి అవకాశం కల్పించి తప్పు చేస్తే మరో పదేళ్లపాటు వెనుకబాటుకు గురికాక తప్పదన్నారు. ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాల్లో పలు పార్టీలకు చెందిన కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల హన్మంతరావు, ఎంపీపీ బానోత్ సునీత, గుంపెనపల్లి అనంతరాములు, జాటోత్ లూసీ, మూడు దుర్గాజ్యోతి, బోడెపూడి అనురాధ, మల్లంపాటి నర్సింహారావు, ఆంతోటి అచ్చయ్య, వడియాల కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, గుగులోత్ సునీత, మూడు రాధ, మల్లెంపాటి నర్సింహారావు, కృష్ణప్రసాద్ నాయక్, కొమ్మినేని శ్రీనివాసరావు, చల్లా హరి, అజ్మీరా రాజు నాయక్, విఠల్, దండగల దేవేందర్, బట్టు శంకర్, కొనకంచి శంకర్, భగవాన్, దూగుంట్ల వీరన్న, బీ రాములు, ప్రసాద్, దొడ్ల రవి పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియా నాయక్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాలూ చౌహాన్

## బంజారాలంటే కాంగ్రెస్‌కు చిన్నచూపు

- రేవంత్‌రెడ్డి చేష్టలే అందుకు నిదర్శనం
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అధోగతే..
- బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బాలూ చౌహాన్

బయ్యారం, నవంబర్ 24 : బంజారాలంటే కాంగ్రెస్‌కు చిన్న చూపని బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బాలూ చౌహాన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని గిరిజనుల్లో అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన బంజారాలను కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అణచివేయాలని చూస్తున్నారని విమర్శించారు. లంబాడీల ఆరాధించే సేవాలాల్ చిత్ర పటాన్ని తోసివేయడమే దానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని 40 స్థానాలు గెలవడానికి బంజారాల ఓట్లే కీలమన్నారు. బంజారాలకు వెయ్యి రూపాయలు, సారా పోస్తే ఓట్లు వేస్తారని మాట్లాడి అవమానించారని మండిపడ్డారు. కాంగ్రెస్‌తో బంజారాలకు ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. బంజారాలు మేల్కోవాలని పిలుపునిచ్చారు. ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. 10 ఏండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బంజారాలకు అండగా నిలిచిందన్నారు. రాష్ట్రంలోని 3,400 తండాలను జీపీలుగా చేసి గిరిజన జీవితాల్లో వెలుగు నింపారన్నారు. స్వరాష్ట్రంలో సేవాలాల్ మహరాజ్ వేడుకలు ఘనంగా జరుపుతున్నారన్నారు. గతం కంటే బంజారాల స్థితిగతుల్లో ఎంతో మార్పు వచ్చిందన్నారు. బంజారాల అభ్యున్నతి ఇలాగే కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు పృథ్వీరాజ్, లక్ష్మణ్ నాయక్, మురళీకృష్ణ, జగన్, శ్రీను, బాలు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

టేకులపల్లి, నవంబర్ 24: స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్స వ కార్యక్రమంలో ఇల్లెం దు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్, ఏఎంసీ చైర్మన్ హరిసింగ్‌నాయక్ దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో సోమలింగేశ్వరస్వామి, జంటనాగులు, అభయాంజనేయస్వా మి, సరస్వతి దేవతల శిలా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు జరిగాయి. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ జాలాది అప్పారావు, బీఆర్ఎస్ నాయకుడు ధారవత్ బాలాజీనాయక్, ఆలయ కమిటీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాసచారి, సభ్యులు బ్రహ్మచారి, బిక్షమయ్య, రాధాకృష్ణ, నోముల భానుచందర్, గ్రామస్తులు జీ రాజేందర్, సందీప్ పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ

కేసముద్రం, నవంబర్ 24 : మండలంలోని పెనుగొండ హైస్కూల్‌లో శుక్రవారం తెలుగు సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం హుస్సేన్ మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. శ్రీధర్‌రెడ్డి, ఆకుల శ్రీకాంత్, మేకల కిష్టయ్య, అంజయ్య, గురునాథ్‌రావు, భాస్కర్, కిషన్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బోధన మెరుగు పర్చుకోవాలి

టేకులపల్లి, నవంబర్ 24: ఉపాధ్యాయులు బోధన మెరుగు పర్చుకోవాలని డీఈవో వెంకటేశ్వరాచారి అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, సుక్కలబోడు ప్రాథమిక పాఠశాల, ఎంపీపీఎస్ మద్దిరాలతండా పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఎల్‌ఆర్ఎస్ యాప్ అటెండన్స్‌ను ఉపాధ్యాయులు సక్రమంగా తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 4, 5వ తరగతి చదువుతున్న పిల్లల్లో కనీస సామర్థ్యాలు లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలలో తొలి మెట్టు లక్ష్యాన్ని చేరుకునే విధంగా అందరూ పని చేయాలన్నారు. కార్యక్రమంలో సీఎంఎస్ కే సైదులు, భాస్కర్‌రావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాషపై పట్టు సాధించుకోవాలి

ఇల్లెందు రూరల్, నవంబర్ 24: నేటి పోటీ ప్రపంచంలో పోటీతత్వాన్ని పెంచుకోవడానికి ఆంగ్లభాషపై పట్టు సాధించుకోవాలని ఆంగ్ల భాష సహాయక ఆచార్యులు తోడేటి రాజు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆంగ్ల భాషపై నైపుణ్యాన్ని, మెలుకువలను నేర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాషపై నైపుణ్యం పెంపొందించుకోవడం చాలా సులువన్నారు. ఆచరణాత్మక చిట్కాలు, వ్యూహాలను అనుసరించి భాషను తేలికగా నేర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బిందుశ్రీ, కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ శేఖర్, చెంచు రత్నయ్య, ఇంద్రాణి, రమేశ్, సరిత, సురేందర్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నమ్మి వచ్చిన వారిని కాపాడుకుంటాం







టేకులపల్లి:పార్టీలో చేరిన వారితో హరిప్రియ, ఇల్లెందు:ఓట్లు అభ్యర్థిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రమ, ప్రచారం చేస్తున్న మడత వెంకట్ గౌడ్, కౌన్సిలర్ సరిత

### బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ

టేకులపల్లి, నవంబర్ 24: మండలంలోని కొత్తతండా (జీ)గ్రామ పంచాయతీ మంగ్యాతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 20మంది కొత్తతండా బీఆర్ఎస్ నాయకుడు బానోత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ సమక్షంలో చేరారు. వారికి హరిప్రియ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని, సమున్నత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ శంకర్‌నాయక్, మాలోత్ పూల్‌సింగ్‌నాయక్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**19, 20వ వార్డులో ప్రచారం**

ఇల్లెందు, నవంబర్ 24: రాష్ట్రంలో మూడోవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావలంటే ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని 19, 20వ, వార్డుల్లో హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ అభివృద్ధి కోసం హరిప్రియకు పూర్తి సహకరించారన్నారు. వందల కోట్ల నిధులతో పట్టణ రూపురేఖలను మార్చిన ఘనత హరిప్రియకే దక్కుతుందన్నారు. మున్సిపాలిటి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడిన హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మడత రమ, కౌన్సిలర్ కొండపల్లి సరిత, కోటేశ్వరావు, మురళి, నారాయణ, రవిశంకర్, మునాఫ్, కమల్ కోరి, లాల్‌సింగ్, స్వామి, అంజి, ఎటూజెడ్ శ్రీను, దివ్యాంగులు పాల్గొన్నారు.

**దివ్యాంగుల ర్యాలీ..**

హరిప్రియను గెలిపించాలని కోరుతూ దివ్యాంగులు శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకుడు తేళ్ల ప్రవీణ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దివ్యాంగులను ఆదుకున్న దేవుడన్నారు. పెన్షన్‌లు పెంచి మాకు బతుకునిచ్చారని కొనియాడారు. హరిప్రియ మాకు ట్రై సైకిళ్లు ఇప్పించారన్నారు. హరిప్రియ గెలుపు కోసం మేమందరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాసరెడ్డి, దివ్యాంగుల సంఘ నాయకులు రాజేందర్, రామోజీ, నవీన్, రాజ్‌కుమార్, రవి, రాము, చారి పాల్గొన్నారు.

**టేకులపల్లి మండలంలో...**

టేకులపల్లి, నవంబర్ 24: ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గెలుపు కోసం మండలంలో నాయకులు ప్రచారం నిర్వహించారు.శుక్రవారం బొమ్మనపల్లి, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు, శాంతినగర్, గొల్లపల్లి, చింతలంక, రావులపాడు గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, మహిళ నాయకురాలు ఆమ్మెడ రేణుక ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈవీఎంలో కారు గుర్తు చూపుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

**ఇల్లెందు రూరల్‌లో..**

ఇల్లెందు రూరల్, నవంబర్ 24: మండల పరిధిలోని మోదుగులగూడెం, మర్రిగూడెం, బొజ్జాయిగూడెం గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను చైతన్యపరిచారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక మాట్లాడుతూ కుట్రలు, కుతంత్రాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. గ్రామాల్లోకి ప్రచారాలకు వెళ్తే ఈ నెల 30న బీఆర్ఎస్‌కు ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో నా యకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





ఇల్లెందు రూరల్: ప్రచారం చేస్తున్న నాయకులు, టేకులపల్లి: ప్రచారం చేస్తున్న మహిళా నాయకురాళ్లు